# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-12-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమైన రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్**

2. **రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్ననట్లు వెల్లడించిన భారతీయ రిజర్వ్ బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా**

3. **పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల బృహత్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

4. **పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

=========================

భారత్ పర్యటనలో భాగంగా ఈ ఉదయం రాష్ట్రపతి భవన్ కు చేరుకున్న రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానించారు. అనంతరం రష్యా అధ్యక్షుడు త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించారు. తర్వాత ఇరుదేశాల అధికారులు పరస్పరం పరిచయం చేసుకున్నారు. రాష్ట్రపతి భవన్ నుంచి పుతిన్ రాజ్‌ఘాట్‌కు చేరుకుని జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుతిన్ సమావేశమైయ్యారు. సమావేశం అనంతరం ఇరు దేశాల నాయకులు సంయుక్త పాత్రికేయుల సమావేశంలో పాల్గొననున్నారు.

-------------------------

రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ముంబైలో ఈరోజు పాత్రికేయులకు తెలియజేశారు. వస్తు,సేవల పన్ను – జీఎస్‌టీ సంస్కరణలతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నామని అన్నారు. ఆరుగురు సభ్యుల కమిటీ వడ్డీ రేట్ల తగ్గింపునకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని దీంతో రెపో రేటు 5.25 శాతానికి వచ్చిందని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ 28 సెకన్లు

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల బృహత్ సమావేశం -మెగా పీటీఎంను ఈరోజు ప్రభుత్వం ఈ రోజు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా భామినిలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి వారికి అందుతున్న సౌకర్యాలు విద్యాబోధనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక పల్నాడు జిల్లా చిలకలూరి పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 29 సెకన్లు

అలాగే శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అనంతపురం, తిరుపతి జిల్లాలలో నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---------------------------

విజయవాడలో 3వ “కృష్ణవేణి సంగీత నీరాజనం” కార్యక్రమాన్ని రేపు, ఎల్లుండి రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ దక్షిణ ప్రాంత డైరెక్టర్ డి వెంకటేశన్ తెలిపారు. సంగీత నీరాజనం కార్యక్రమంపై విజయవాడలో ఈ రోజు ఆయన మాట్లాడుతూ, కేంద్ర పర్యాటక , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత నాటక అకాడమీ సహకారంతో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో 98 మంది కళాకారులతో 18 కచేరీలు ఉంటాయని చెప్పారు.”కర్ణాటక సంగీత గమ్యస్థానంగా విజయవాడ” ఇతివృత్తంతో జరిగే ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభిస్తారని తెలిపారు

---------------------------

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని మరింత అభివృద్ధి చేయనున్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించడంపై నిర్వహించిన కృతజ్ఞత సభలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ప్రభుత్వ పాలనకు సంబంధించి అధికార భవనాల సముదాయాలను నిర్మించేందుకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి తెలియజేస్తూ,

వాయిస్ 35 సెకన్లు

---------------------------

వారణాసిలో జరుగుతున్న కాశీ తమిళ సంగమం 4.0 కార్యక్రమంలో భాగంగా నమో ఘాట్‌లో విద్యార్థులకు చిల్డ్రన్స్ కార్నర్ ను నిన్న నిర్వహించారు. ఇందులో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని తెలియజేసేలా ప్రత్యేక తోలుబొమ్మ ప్రదర్శనను నిర్వహించారు. భారతదేశ గొప్ప స్వాతంత్ర్య నాయకుల పోరాట స్ఫూర్తి గురించి వివరించారు. అనంతరం నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీదీ పిల్లల విభాగం ఆధ్వర్యంలో “వారణాసి - ఎ హెరిటేజ్ సిటీ” అనే అంశంపై క్విజ్ పోటీను నిర్వహించారు.

---------------------------

పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా తూర్పు నాయుడు పాలెంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్స్

---------------------------

రాష్ట్రాన్ని స్వచ్ఛతలో మొదటిస్థానంలో నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆయన ఈరోజు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల పాత్రికేయులతో పట్టాభిరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల టన్నుల వ్యర్థాలను తొలగించేందుకు 75 వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఘన వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్లను నిర్మిస్తున్నామని తెలిపారు.

---------------------------

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వం నగదును జమ చేస్తోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ గ్రామీణ మండలం రాయనపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ‘ అన్నదాత సుఖీభవ” పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రం లో పొడి వాతావరణం కొనసాగుతుందని అలాగే పలు జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ,

వాయిస్..16 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల – మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను బాపట్ల పార్లమెంటు సభ్యులు టి. కృష్ణ ప్రసాద్ కోరారు. ఢిల్లీలో రైల్వే మంత్రితో ఆయన నిన్న సమావేశమై కొత్త రైల్వే లైన్ కు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు.

=====================